# ప్రజాజ్యోతి

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

## వరంగల్

మంగళవారం 02-12-2025 పేజీలు : 8


**వరంగల్, డిసెంబర్ 1 :**

ఎన్నికల్లో గెలవాలంటే నామినేషన్ వేయాలి.. ప్రచారం చేయాలి. అందుకు కార్యకర్తలు, ప్రచార సామగ్రి తదితరాలు కావాలి. వీటన్నింటి కోసం డబ్బు కావాలి.. అకస్మాత్తుగా వచ్చిన ఎన్నికల నోటిఫికేషన్‌తో పోటీ చేసే అభ్యర్థులు కావాల్సినంత డబ్బు లేక నానా అవస్థలు పడుతున్నారు. కోర్టులో బీసీ రిజర్వేషన్ల అంశం తేలేవరకు ఇప్పట్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరగవని స్థానిక నేతలు నింపాదిగా ఉండగా, అకస్మాత్తుగా పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో ఆశావహులు ఆందోళనకు గురవుతున్నారు. ఎన్నికల్లో పోటీ చేసేందుకు డబ్బులు సమకూర్చుకునేది ఎలా అనే ఆలోచనలో పడ్డారు. అప్పులు ఇచ్చే వారి చుట్టూ తిరుగుతున్నారు. కొందరు ఆస్తుల అమ్మకాలకు తెగ బడుతుండగా, మరికొందరు ఆస్తులు కూడబెడుతున్నారు. ఈ ఎన్నికల్లో పోటీచేసి తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలని అభ్యర్థులు ఆశ పడుతున్నారు. గ్రామపంచాయతీల పదవీకాలం 2024జనవరి నెలాఖరుతో ముగియగా మరుసటి నెలలోనే ఎన్నికల నిర్వహించాల్సిన ప్రభుత్వం నిర్వహించలేదు.



# ఎన్నికలకు కాసులు ఎట్లా?

- ఎమ్మెల్యేలపై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఆశలు - దిక్కులు చూస్తున్న ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు - ఆస్తులను కుదువ పెడుతున్న మరికొందరు

## నామినేషన్ ర్యాలీతోనే కత్తి సుధీర్ గెలుపు తథ్యమయింది

జనసంద్రోహంతో నామినేషన్ ర్యాలీ

నామినేషన్ దాఖలు చేయించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



హనుమకొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 01, (ప్రజాజ్యోతి): హన్మకొండ జిల్లా, ఐనవోలు మండల పరిధిలోని పున్నేల్ గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కత్తి సుధీర్ కు మద్దతుగా నిర్వహించిన నామినేషన్ కార్యక్రమం ఘనంగా జరిగింది.

7



## ఎయిడ్స్ పై ప్రజల్లో అవగాహన కల్పించాలి

- జిల్లా కలెక్టర్ డా.సత్య శారద
- వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ, సదస్సు

4

# కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు బీజేపీ పార్టీలో చేరిక

**నర్సంపేట డిసెంబరు 1 (ప్రజా జ్యోతి):**
నర్సంపేట మండలం,ఇటుకాలపెల్లి గ్రామానికి చెందిన సొనబోయిన రాజు,సోనబోయిన కృష్ణ,సొనబోయిన శివకుమార్ బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి రాము ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోదీ కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామ అభివృద్ధి సాధ్యమని గ్రహించి బిజెపి పార్టీలో చేరుతున్నారన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో స్థానిక ఎన్నికల్లో యువకులకు ఎక్కువ ప్రాధ్యానత కల్పిస్తూ,వారిని ప్రజా ప్రతినిధులను చేస్తానని అన్నారు..స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామ అభివృద్ధి సాధ్యమైతుందన్నారు.స్థానిక ఎన్నికల్లో



నిలబడుతున్న అభ్యర్థుల గెలుపుకై సైనికుల్లా ప్రతి కార్యకర్త పని చెయ్యాలని అన్నారు%ౌ.%ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్,అచ్చ దయాకర్,పొగాకు విఘ్నేశ్,జూలూరి మనీష్,బానోత్ రమేష్,పల్లకొండ శ్రీను,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# బచ్చన్నపేట గ్రామాన్ని అభివృద్ధి చేస్తా ఆశీర్వదించండి

**బచ్చన్నపేట గ్రామ స్వసంత్ర అభ్యర్థి పైసా రాజశేఖర్**

**బచ్చన్నపేట, డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి) :**
బచ్చన్నపేట గ్రామ సర్పంచ్ బరిలో స్వతంత్ర అభ్యర్థిగా పైసా రాజా శేఖర్ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు యువకులు, మహిళలు పెద్ద ఎత్తున ర్యాలీగా వెళ్తూ బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదే గ్రామంలో పుట్టి పెరిగానని, గ్రామ సమస్యలపై పూర్తిగా అవగాహన ఉన్న వ్యక్తిగా మీ ముందుకు వస్తున్నానని అన్నారు. గ్రామ సమస్యలను పరిష్కరిస్తానని గ్రామాభివృద్ధికి తోడ్పడతానని, గ్రామంలో గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, ఆశీర్వదించి సర్పంచిగా గెలిపించండని, అభివృద్ధి చేసి చూపిస్తానని పైసా రాజశేఖర్ గ్రామస్తులను కోరారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు,



యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పడమటి కేశపూర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి జంగిటి సంగీత విద్యానాథ్ నామినేషన్ దాఖలు

**బచ్చన్నపేట డిసెంబర్ 01 ( ప్రజాజ్యోతి) :**
బచ్చన్నపేట మండలంలోని పడమటి కేశపూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రాజకీయ జోష్ కొనసాగుతోంది. గ్రామ కాంగ్రెస్ తరపున జంగిటి సంగీత, విద్యానాథ్ తన నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై విద్యానాథ్‌కు మద్దతు తెలిపారు. నామినేషన్ అనంతరం జంగిటి సంగీత విద్యానాథ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే తన లక్ష్యమని, తాగునీరు, సాగునీరు, వ్యవసాయ సౌకర్యాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు.



గ్రామంలో పలు సామాజిక కార్యక్రమాలు చేశానని పేర్కొన్నారు. ప్రజలు ఆశించిన మార్పు తీసుకురావడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామంలో ఎన్నికల వేడి పెరుగుతున్న నేపథ్యంలో జంగిటి సంగీత విద్యానాథ్ నామినేషన్ కు పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు ర్యాలీగా వచ్చి నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామములోని ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియ పార దర్శకంగా, అంకిత భావంతో నిర్వహించాలి

**వరంగల్ కలెక్టరేట్ డిసెంబర్ 01 (ప్రజా జ్యోతి):**
గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలో నియమించిన నోడల్ అధికారుల పని తీరుపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సోమవారం నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.సమావేశంలో ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్ష పాతంగా జరిగేలా ఎన్నికల నోడల్ అధికారులు వారికి కేటాయించిన ఎం సి సి, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, ఎం సి ఎం సి తదితర నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులను అంకిత భావంతో నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు నివేదికలు పంపాలని ప్రత్యేకంగా సూచించారు. మొదటి విడత నామినేషన్లు పూర్తి అయి స్క్రూటీని జరుగుతుందని, రెండో విడత నామినేషన్లు మొదలైనవని, ఎన్నికల ప్రక్రియ అంతయు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఏలాంటి లోటుపాట్లు లేకుండా ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టరేట్ లో నోడల్ పాయింట్ల వారిగా డ్యూటీ లో కేటాయించిన సిబ్బంది కలెక్టరేట్లో వారి ఎన్నికల



విధులు నిర్వహించేందుకు కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాట్లు చేయడమైనదని, ఎప్పటి కప్పుడు ఎలక్షన్ కమిషన్ కి అందించవలసిన రోజువారి నివేదికలు అందించాలని ఈ సందర్భంగా నోడల్ అధికారులకు సూచించారు. జిల్లాలో మూడు విడతలుగా కొనసాగుతున్న గ్రామ పంచాయతీ మరియు వార్డ్ మెంబర్ల రెండవ సాధారణ ఎన్నికల ప్రక్రియ అంతయు డిసెంబర్ 17 వరకు కొనసాగుతుందని ఈ ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు నిరంతరం సంసిద్ధంగా ఉంటూ ఎలాంటి లోపాలు లేకుండా కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డిపిఓ కల్పన సంబంధిత ఎన్నికల నోడల్ అధికారులు మరియు సంబంధిత విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పడమటి కేశవపూర్ లో నామినేషన్ వేసిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎర్రోళ్ల విజయ

**బచ్చన్నపేట, డిసెంబర్ 01 ( ప్రజాజ్యోతి) :**
ఒక్కసారి అవకాశం ఇచ్చి సర్పంచిగా గెలిపిస్తే గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను గ్రామ ప్రజలు అందరితో కలసి చర్చించి గ్రామ అభివృద్ధికి పాటుపడతానని బచ్చన్నపేట మండలంలోని పడమటి కేశవాపూర్ బి ఆర్ ఎస్ సర్పంచి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎర్రోళ్ల విజయ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం రోజున గ్రామ ప్రజలతో గ్రామ పంచాయతీ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి నామినేషన్ వేశారు.



# సమాజానికి హాని కలుగకుండా బాధ్యత వహించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**





**వరంగల్ కలెక్టరేట్ డిసెంబర్ 01 (ప్రజా జ్యోతి):** ప్రపంచ ఎయిడ్స్ దేసందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కాకతీయ మెడికల్ కాలేజ్ గేటు నుండి ఐఎంఏ హాల్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ఐఎంఏ హాల్లో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి డిస్ట్రిక్ట్ ప్రిన్సిపాల్ జడ్జి నిర్మల గీతాంబ, సెకండ్ అడిషనల్ జడ్జి, డిస్టిక్ లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ సాయి కుమార్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు జెండా ఊపి ర్యాలీ ప్రారంభించడం జరిగినది. ఐఎంఏ హాల్లో నిర్వహించిన ఎయిడ్స్ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసినకలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ డాక్టర్ సత్య శారద జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ పూర్వకాలంలో కుటుంబ వ్యవస్థ సమష్టిగా ఉండడం వలన ఆ కుటుంబంలోని సభ్యులు ఎలాంటి చెడు అలవాట్లకు గురికాకుండా చూసుకునేవారని తెలిపారు. ఆధునిక కాలం లో మానసిక ఒత్తిడికి గురి అవుతున్న వ్యక్తులు మత్తు పానీయాల కు డ్రగ్స్ కు అలవాటు పడి క్షనికావేశం లో తప్పుడు నిర్ణయాలు తీసుకొని ఎయిడ్స్ కు గురి అవుతున్నారని తెలిపారు. కుటుంబం లోని పెద్దలు తప్పనిసరిగా వారి కుటుంబ సభ్యుల ప్రవర్తనను గమనించి వారిని సక్రమ మార్గంలో పెంచాలని, సమాజానికి హాని కలుగకుండా బాధ్యత వహించాలని అన్నారు. ఎయిడ్స్ వ్యాధి గురించి ప్రజలలో అవగాహన కల్పించి వ్యాధి లక్షణాలు ఉన్నవారికి తగిన పరీక్షలు చికిత్సలు అందించి వారిని సమాజంలో మంచి పౌరులుగా జీవించడానికి అందరూ సహకరించాలని కోరారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద చేతుల మీదుగా ఎయిడ్స్ నియంత్రణ కొరకు ఉత్తమ ప్రతిభ కన పరిచిన ఉద్యోగస్తులకు ఎన్జీవో సంఘాల సభ్యులకు ప్రశంసా పత్రాలు అందించి సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలోజిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సాంబ శివరావు, డాక్టర్ హరి చందర్ రెడ్డి ఎంజీఎం సూపరింటెండెంట్, డాక్టర్ లక్ష్మీదేవి సి కె ఎం ఆసుపత్రి సూపరింటెండెంట్,డాక్టర్ సూర్య ప్రకాష్ సీనియర్ వైద్యాధికారి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ మోహన్ సింగ్, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ ఉదయ్ రాజ్, డాక్టర్ వంశీకృష్ణ, ఐఎంఏ జనరల్ సెక్రెటరీ డాక్టర్ అజీజ్ అహ్మద్, పల్లె దావఖాన వైద్యాధికారులు, డిప్యూటీ డెమో, సిబ్బంది, వరంగల్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సిబ్బంది డి పి ఎం సుధాకర్ డిఐఎస్ రామకృష్ణ ఎన్జీవోస్ సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, వర్ద్ ట్రక్కర్స్, వర్ద్ మైగ్రేట్స్, ఆర్ డి ఎం ఎం, మారి వరంగల్, మారి టు ,కరుణ మిత్ర పీపుల్స్ సొసైటీ, లింకు వర్కర్స్, వన్ స్టాప్ సెంటర్, ఎంజీఎం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణలో పొరపాట్లకు తావు ఉండకూడదు

### కలెక్టర్ డా. సత్య శారద

**నల్లబెల్లి/దుగ్గొండి/గీసుగొండ/ డిసెంబర్ 01( ప్రజా జ్యోతి):** గ్రామపంచాయతీ రెండవ విడత ఎన్నికల నామినేషన్ల స్వీకరణను పకడ్బందీగా నిర్వహించాలని, ఎలాంటి తప్పిదాలకు తావు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి డా. సత్య శారద అధికారులకు సూచించారు. నర్సంపేట రెవెన్యూ డివిజన్ పరిధిలోని దుగ్గొండి మండలంలో శివాజీనగర్, నల్లబెల్లి మండల కేంద్రం, రేలకుంట, గీసుగొండ మండలంలోని కోనాయిమాకుల, మచ్చాపూర్ గ్రామ పంచాయతీ నామినేషన్ కేంద్రాలను కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. నామినేషన్ల స్వీకరణ విధానంపై సమగ్రంగా పరిశీలించి, అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు అన్ని అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని ఆమె సూచించారు. రెండవ విడత నామినేషన్ల చివరి రోజున భారీగా నామినేషన్లు వచ్చే అవకాశం ఉండడంతో ముందుగానే తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చివరి సమయంలో జరిగే చిన్నపాటి పొరపాటు కూడా నామినేషన్ తిరస్కరణకు దారితీయవచ్చని, అభ్యర్థులు ముందస్తుగా




జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి నామినేషన్ కేంద్రంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. అభ్యర్థుల సందేహాలు వెంటనే నివృత్తి చేసుకునేందుకు వీటిని వినియోగించుకోవాలని సూచించారు. ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ కొనసాగుతుందని పేర్కొన్నారు. కలెక్టర్ వెంట జెడ్పీ సీఈఓ రామిరెడ్డి, ఆర్డీఓ ఉమారాణి, నల్లబెల్లి తహసిల్దార్ ముప్పు కృష్ణ, ఎంపీడీవో శుభ నివాస్. ఎంపీఓ పసరగొండ రవి. పంచాయతీ కార్యదర్శి ధర్మేందర్. సిబ్బంది పాల్గొన్నారు.

# తాసిల్దార్ కార్యాలయం ముందు బురదమయం

**తాగునీటి పైపు లీకేజీ నిరంతరం కారుతున్న నీరుద-ప్రభుత్వ కార్యాలయానికి వివిధ పనుల మీద వచ్చే వృద్ధులు మహిళలు, ప్రజానీకం ఈ బురదగుండ నడవలేక ఇబ్బందులు పడుతున్నారు.**

**చెన్నారావుపేట డిసెంబర్ 1(ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండలంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద గత వారం రోజులుగా పైపు లీకేజీ సమస్య స్థానికులను కార్యాలయానికివచ్చేవారినితీవ్రంగాఇబ్బందిపెడుతోంది. తాగునీటి పైపు పగిలిపోవడంతో పెద్ద మొత్తంలో నీరు వృధా అవుతూ కార్యాలయం ప్రధాన ప్రాంతమంతా నీటి గుంతగా మారింది. నిరంతరం కారుతున్న నీరు, మట్టి కలిసిపోయి కార్యాలయం ముందు పూర్తిగా బురదమయంగా మారిపోయింది. ప్రభుత్వ కార్యాలయానికి వచ్చే ప్రజలు, ఉద్యోగులు ఈ బురద గుండా నడవలేక అవస్థలు పడుతున్నారు. లీకేజీ మొదలై వారం రోజులు అవుతున్నప్పటికీ ఈ సమస్యను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. తక్షణమే



సంబంధిత అధికారులు స్పందించి లీకేజీని అరికట్టి కార్యాలయం ముందు ప్రాంతాన్ని శుభ్రం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# బిఆర్ఎస్ లో బోటిమిది తండా మాజీ సర్పంచ్ చేరిక

**ఖానాపురం/ డిసెంబర్ 1 : (ప్రజా జ్యోతి):** ఖానాపురం మండలం బోటిమిది తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ గుగులోత్ తారమ్మ మరియు గుగులోతు కిషన్ నాయక్ తో గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు ఏఎంసీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ ఎస్ పార్టీలో చేరారు .గుగులోతు కిషన్ నాయక్ తో పాటు బాధవత్ రవి నాయక్,బానోతు లచ్చిరాం,గుగులోతు లింబా,గుగులోతు సమ్య,బానోతు సదర్ లాల్,గుగులోతు హచ్య మూడు మంగమ్మ,బానోతు చాంది, గుగులోతుసంతోష్,బానోతు నరేష్, గుగులోతు రాజు,గుగులోతు




సురేష్,బానోతు మాలమ్మ, బానోతు యకమ్మ తదితరులు చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధికి పట్టం కట్టండి : అర్జుల.

**తరిగొప్పుల, ప్రజాజ్యోతి , డిసెంబర్ 1:** అందుబాటులో ఉండి అభివృద్ధి చేసిన వారికే పట్టం కట్టాలని తెలంగాణ సీడ్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ అర్జుల సంపత్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని అబ్దుల్ నాగారం గ్రామ పంచాయితీ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా తాళ్లపల్లి రాజేశ్వర్ నామినేషన్ వేసేందుకు ఆయన ముందున్నారు. ఈ సందర్భంగా సంపత్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ నాటినుండి నేటి వరకు ప్రజల సేవ తో తాళ్లపల్లి రాజేశ్వర్ అందరి మన్ననలు పొందిన వ్యక్తి అని అన్నారు .



అటువంటి వ్యక్తిని స్థానిక ఎన్నికలలో సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి ఎంతగానో దోహదవడుతుందని,జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి అండదండలతో అబ్దుల్ నాగారం గ్రామా న్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు అవకాశం ఉంటుంద న్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు భోగ శ్రీనివాస్, పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి దళారులను నమ్మి మోసపోకండి

### - వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు



**వెంకటాపూర్ డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి):** పత్తి రైతులు దలారులతో మోసపోవద్దని వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు అన్నారు. సోమవారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం బూర్గుపేట గ్రామపంచాయతీ పరిధిలో గల ఎన్నికల నామినేషన్ నిమిత్తం తిమ్మా పూర్ వెళ్తున్న క్రమంలో పత్తి దళారులు కనబడడంతో అక్కడ ఆగి రైతులతో మాట్లాడారు. పత్తిదళారులను నమ్మి పత్తి వేయద్దని సూచనలు చేశారు. సిసిఐ ములుగు జిల్లాలో ఉందని రైతులకు తెలిపారు. వెంటనే వారి కాంటను తనిఖీ చేసి ఇంకోసారి ఈ మండలంలో రైతులను మోసం చేయొద్దని దళారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్సై వెంట పోలీస్ సిబ్బంది రైతులు తదితరులు ఉన్నారు. •

## శ్రీ చైతన్య లో క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం



**వరంగల్ సిటీ, డిసెంబర్ 01(ప్రజాజ్యోతి):** ప్రతిమ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో డాక్టర్ సుమిత్రా తిప్పని నగరంలోని హంటర్ రోడ్ లో గల శ్రీ చైతన్య సీబీఎస్ఈ పాఠశాలలో పిల్లలకి క్యాన్సర్ పై అవగాహన సదస్సుని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో క్యాన్సర్ రావడానికి కారణమైన హెచ్ పీ వి వైరస్ గురించి వివరిస్తు క్యాన్సర్ రాకుండా ఉండడానికి తగు జాగ్రత్తలను తీసుకోవాలని విద్యార్థులకు అవగాహనను కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మీ , డీన్ కర్ణాకర్, ప్రైమరీ ఇన్చార్జ్ షాహీన్ , ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ శ్రావణి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు ఏవీవీ విద్యార్థి ప్రణీత్ ఎంపిక

**వరంగల్ సిటీ, డిసెంబర్ 01(ప్రజాజ్యోతి):** నగరంలోని ఏవీవీ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి తేజావత్ ప్రణీత్ క్రీడా రంగంలో ఉత్తమ ప్రతిభ చాటాడు. ప్రతిష్టాత్మక రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపిక





య్యాడు. ఈ అరుదైన విజయానికి గాను, ప్రణీత్ ను పాఠశాల యాజమాన్యం, అధ్యాపక బృందం సోమవారం ఘనంగా అభినందించింది. ప్రణీత్ మరింత కృషి చేసి జాతీయ స్థాయిలో కూడా రాణించాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య శాశ్వత సభ్యులు చందా శ్రీకాంత్, డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఇ.సత్యనారాయణ, ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ డా. భుజేందర్ రెడ్డి, విద్యా సలహాదారులు వాసుదేవులు, జూనియర్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ (పీడీ) డా.బరుపాటి గోపి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కొడిమ్యాల శ్రీనివాస రావు, పీఈటీలు రాజశేఖర్, శ్రీకాంత్, రాజేశ్వరి, ఉపాధ్యాయ బృందం సంధ్యారాణి, నవీన్, భాగ్యలక్ష్మి, వీరేశలింగం, భాస్కర్, మహేందర్ నాథ్, నర్సింహా రెడ్డి, శైలజ, అనూష తదితరులు ఉన్నారు.

# వివిధ గ్రామాల సర్పంచు స్థానాలకు పోటీ చేసే అభ్యర్థుల జాబితా విడుదల చేసిన కాంగ్రెస్

**రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి**

**రాయపర్తి డిసెంబర్ 01 ప్రజా జ్యోతి:** స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా రాయపర్తి మండలంలోని వివిధ గ్రామాల లో సర్పంచులుగా పోటీ చేసే అభ్యర్థుల జాబితాను విడుదల చేయడం జరిగిందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి అన్నారు. సందర్భంగా కాంగ్రెస్ నుండి పోటీలో నిలబడే అభ్యర్థులని జాబితాను విడుదల చేశారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూపాలకుర్తినియోజకవర్గశాసనసభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి,మరియు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల



RAYAPARTHY MANDAL INC SARPANCH CANDIDATES LIST

| S NO | GP | RESERVATIONS | CANDIDATE NAME |
|---|---|---|---|
| 1 | Are Gudem | UR(M/W) | Rajeshwar Rao |
| 2 | Avusulakuntathanda (AK Thanda) | ST(M/W) | Guguloth Badya |
| 3 | Balajinagar (T) | ST(M/W) | Unanimous (Mohanlal) |
| 4 | Balnaik Thanda | ST(W) | Bhukya Sridevi W/o Sammaiah |
| 5 | Bandanpally | UR(W) | Koudagani Sunitha W/o Ramesh |
| 6 | Bhuranpally | BC(W) | Kusa Kavitha w/o Mahender |
| 7 | Dubbathanda | ST(M/W) | Dedavath Gopal |
| 8 | Errakunta Thanda | ST(W) | Guguloth Sunitha W/o Mansing |
| 9 | Gannaram | SC(W) | Janagam Jyoshna W/o Yakaiah |
| 10 | Jagannadhapalle | UR(M/W) | Baddam Suguna |
| 11 | Jayaram Thanda(k) | ST(W) | Jatoth Sawrupa W/o Vijay Bhaskar |
| 12 | Jinkuram Thanda | ST(W) | Guguloth Sunitha w/o Srinivas |
| 13 | Katrapally | UR(W) | Kunduru Uma W/o Jayapal Reddy |
| 14 | Keshavapur | UR(M/W) | Guja Sudhakar |
| 15 | Kistapur | UR(M/W) | Unanimous (Kondam Rangareddy) |
| 16 | Kolanpally | SC(W) | vangala Yellamma W/o Yakaiah |
| 17 | Kondapur | BC(W) | Md. Shakeera W/o Abdul |
| 18 | Kondur | BC(M/W) | Rayini Yakanna |
| 19 | Kothuru | UR(W) | Kandikatla Swapna W/o Santosh |
| 20 | Mahaboobnagar | UR(M/W) | Pendli Mahender Reddy |
| 21 | Moripirala | BC(M/W) | Unanimous |
| 22 | Mylaram | SC(M/W) | Chirra Venu |
| 23 | Ookal | ST(W) | Banoth Lali W/o Hari Sing |
| 24 | Panishthanda | ST(W) | Bhukya Bulla C/o Paramesh |
| 25 | Panyanaikthanda | ST(W) | Nethavath Hirani W/o Kishan |
| 26 | Perikedu | BC(M/W) | Teegala Sailu |
| 27 | Pothireddipally | UR(M/W) | Girikathula Ellaiah |
| 28 | Ragannagudem | UR(W) | Akula Shobha w/o Narayana |
| 29 | Sannur | SC(W) | Chinapaka Yakamma W/o Chinnapaka Yellaiah |
| 30 | Surya Thanda | ST(M/W) | Munavath Bhansha |
| 31 | Tettekunta Thanda | ST(M/W) | Banoth Naveen |
| 32 | Thirmalayapally | SC(M/W) | Vashapaka Yellaiah |
| 33 | Venkateshwarapally | SC(M/W) | Sankineni Saraiah |

మేరకుపలు గ్రామాల సర్పంచ్ అభ్యర్థులనూ ప్రకటించడం జరిగిందని ఆయన తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపు లక్ష్యంగా సోమవారం రాయపర్తి మండలంలోని 33 గ్రామాలకు చెందిన సర్పంచ్ స్థానాలకు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను ప్రకటించినరాయపర్తి మండల పార్టీ అధ్యక్షుడుఈదులకంటి రవీందర్ రెడ్డి. అనంతరం ఆయన మాట్లాడుతూ పోటీలో ఉన్న అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని ఆయన కోరారు.

# ఎయిడ్స్ పై ప్రజల్లో అవగాహన కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ డా.సత్య శారద**

**- వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ, సదస్సు**



**వరంగల్ సిటీ, డిసెంబర్ 01(ప్రజాజ్యోతి):** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆధ్వర్యంలో సోమవారం కాకతీయ మెడికల్ కాలేజ్ గేటు నుండి ఐఎంఏ హాల్ వరకు అవగాహన ర్యాలీ చేపట్టి అనంతరం ఐఎంఏ హాల్లో సదస్సు నిర్వహించారు. జిల్లా ప్రిన్సిపాల్ జడ్జి నిర్మల గీతాంబా, సెకండ్ అడిషనల్ జడ్జి మరియు జిల్లా లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ సాయి కుమార్, డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ బి సాంబశివరావు జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఐఎంఏ హాల్లో నిర్వహించిన సదస్సుకు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ డా.సత్య శారదా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పూర్వం ఉమ్మడి కుటుంబ వ్యవస్థలో ఎలాంటి చెడు అలవాట్లకు గురికాకుండా చూసుకునేవారని తెలిపారు. నేటి కాలంలో మానసిక ఒత్తిడికి గురి అవుతున్న వ్యక్తులు మత్తు పానీయాలకు, డ్రగ్స్ కు అలవాటు పడి క్షణికావేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకొని ఎయిడ్స్ బారిన పడుతున్నారని అన్నారు. కుటుంబ పెద్దలు తప్పనిసరిగా వారి కుటుంబ సభ్యుల ప్రవర్తనను గమనించి వారిని సక్రమ మార్గంలో పెంచాలని, సమాజానికి హాని కలుగకుండా బాధ్యత వహించాలని అన్నారు. ఎయిడ్స్ వ్యాధి గురించి ప్రజలలో అవగాహన కల్పించి, వ్యాధి లక్షణాలు ఉన్నవారికి తగిన పరీక్షలు చికిత్సలు అందించి వారిని సమాజంలో మంచి పౌరులుగా జీవించడానికి అందరూ సహకరించాలని కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు కార్యక్రమానికి ముందు జిల్లాలో ఉన్న ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులపై తీసుకుంటున్న చర్యల గురించి, అవగాహన కార్యక్రమాల గురించి వివరించారు. ఎయిడ్స్ వ్యాధి ముందుగా హెచ్ఐవి తో ప్రారంభమవుతుందని, ఇది సోకడానికి ప్రధాన కారణాలు సురక్షితముగాని లైంగిక సంబంధాలు, కలుషితమైన సూదులు, సిరంజీలు, రక్తము మార్పిడి ,హెచ్ఐవి కలిగిన తల్లి నుండి బిడ్డకు సోకే ప్రమాదాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ హరిచందర్ రెడ్డి మాట్లాడుతూ హెచ్ఐవి పైన ప్రజలకు అవగాహన కల్పించాలని, హెచ్ఐవి సోకిన వారికి వివిధ రకాల వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి తగిన చికిత్సలు తీసుకొని ఇతర వ్యాధులకు గురికాకుండా ఉండాలని సూచించారు. సికెఎం హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీదేవి మాట్లాడుతూ గర్భం దాల్చిన ప్రతి స్త్రీలకు హెచ్ఐవి పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నామని, ఎవరైనా వ్యాధిగ్రస్తులు ఉన్నట్లయితే వారికి తీసుకోవలసిన జాగ్రత్తల పైన అవగాహన కల్పించి తగిన చికిత్సలు అందిస్తున్నామని తెలిపినారు. సీనియర్ వైద్యాధికారి డాక్టర్ సూర్య ప్రకాష్ మాట్లాడుతూ ఐసిటిసి, పిపిటిసిటి లలో ఉచితముగా పరీక్షలు నిర్వహించి తగిన సూచనలు సలహాలను ఇస్తూ వారికి చికిత్స అందిస్తున్నామని, విద్యార్థినీ విద్యార్థులకు ఎయిడ్స్ పైన అవగాహన కార్యక్రమాలను నిర్వహించడంలో వరంగల్ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సిబ్బంది ప్రయత్నం చేస్తూ తగిన ఫలితాలు రాబట్టి ఎయిడ్స్ వ్యాధి విస్తరించకుండా చేస్తున్నారని తెలిపినారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖలోని జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, వివిధ ఎన్జీవో సంఘాలలోని సభ్యులకు, ఎయిడ్స్ నియంత్రణ కొరకు ఉత్తమ ప్రతిభ కనపరిచిన ఉద్యోగస్తులకు ఎన్జీవో సంఘాల సభ్యులకు ప్రశంసా పత్రాలు అందించి సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ మోహన్ సింగ్, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ ఉదయ్ రాజ్, డాక్టర్ వంశీకృష్ణ, ఐఎంఏ జనరల్ సెక్రెటరీ డాక్టర్ అజీజ్ అహ్మద్, పల్లె దావకాన వైద్యాధికారులు, డిప్యూటీ డెమో, సిబ్బంది, వరంగల్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సిబ్బంది, డిపిఎం సుధాకర్, డిఐఎస్ రామకృష్ణ, ఎన్జీవోస్ సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, వర్ధ ట్రక్కర్స్, వర్ధ మైగ్రేట్స్, ఆర్ డి ఎం ఎం, మారి వరంగల్, మారి టు, కరుణమిత్ర పీపుల్స్ సొసైటీ, లింకు వర్కర్స్, వన్ స్టాప్ సెంటర్, ఎంజీఎం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# బిఆర్ఎస్,సిపిఐ ట ఎంఊ నుండి కాంగ్రెసులో చేరిక

**ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**

**పాలకుర్తి డిసెంబర్ 01/ ప్రజా జ్యోతి /** రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రజా సంక్షేమలకు ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ కి ఆకర్శితులై మండ లంలోని ఈరవెన్ను గ్రామానికి చెందిన బిఆర్ఎస్, సిపిఐ ట ఎం ఊ నాయకులు10 మంది, తొర్రూర్ టజె ఊ గ్రామ వడ్డెర కాలనీకి



చెందిన ఆలకుంట్ల వెంకన్న ఆధ్వర్యం లో100 మంది నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సమక్షంలో సోమవారం పార్టీలో చేరినారు. వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రజల సంక్షేమ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నాడని తెలిపారు. స్థానిక ఎన్నికలలో కొత్త పాత అను తేడా లేకుండా కాంగ్రెస్ కార్యకర్తలు సమిష్టిగా కృషిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు సర్పంచులు, వార్డు మెంబర్లు అధిక మెజార్టీతో గెలవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, ఎర్రబెల్లి రాఘవరావు, చిలువేరు కృష్ణమూర్తి, ఈరవెన్ను గ్రామ పార్టీ అధ్యక్షులు బిర్రు సోమేశ్వర్, తొర్రూరు గ్రామ పార్టీ అధ్యక్షులు చిలువేరు బాలరాజు, ఏఎంసి వైస్ చైర్మన్ అనుముల మల్లారెడ్డి, నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు గోనె మహేందర్ రెడ్డి, పసులాది ఐలయ్య, గాదరి కుమారస్వామి, అనుముల రమేష్, తుడుసు మల్లేష్,లొంక ఐలయ్య,పవన్ భాస్కర్ ముత్తయ్య, రాజశేఖర్, బతోజు రామస్వామి, బొమ్మిశెట్టి ఎల్లయ్య, ఐలయ్య, శ్రీను, కుమార్, పులి భాస్కర్ పల్లెపు మల్లయ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించాలి

**వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబిడి రాజిరెడ్డి**

**వర్ధన్నపేట డిసెంబర్ 1 ప్రజా జ్యోతి:**సర్పంచ్ ఎన్నికలలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబిడి రాజిరెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. దీటిపల్లి, దమ్మన్నపేట, గ్రామాల కార్యకర్తల తో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, సర్పంచ్, వార్డు నెంబర్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని, పాత కొత్త తేడా



లేకుండా అందరూ సమన్వయంతో కలిసికట్టుగా పనిచేయాలి అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. కష్టపడ్డ ప్రతి ఒక్కరికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి గ్రామాలను మరింత అభివృద్ధి సంక్షేమం పథకాలు అందేలా సహకరించాలని కోరారు..

# గట్టికల్ గ్రామంలో ఘనంగా కంఠమహేశ్వర స్వామి కళ్యాణం

**రాయపర్తి డిసెంబర్ 1 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని గట్టికల్లు గ్రామంలో సోమవారం గౌడ సంగం గ్రామకమిటీ అధ్యక్షుడు మెరుగు ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో గౌడ్ అన్నల కుల దైవం సూరమాంబ కంఠ మహేశ్వర స్వామి కళ్యాణం ఘనంగా వేదోచ్చారణల మధ్య నిర్వహించారు. కళ్యాణం తో పాటు వనం ఎల్లమ్మ, వనం మైసమ్మ తల్లులకు ఘనంగా పూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు.



# నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన అదనపు జిల్లా కలెక్టర్

**టేకుమట్ల డిసెంబర్ 01 ప్రజాజ్యోతి న్యూస్ :** భూపాలపల్లి జిల్లా రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా టేకుమట్ల మండలంలోని అంకుషాపూర్, టేకుమట్ల క్లస్టర్‌ను సందర్శించి,కొనసాగుతున్న నామినేషన్ ప్రక్రియనుసమీక్షించినఅదనపుజిల్లాకలెక్టర్(స్థానికసంస్థలు)ఎఫ్‌వి సి మరియు ముఖ్య కార్యనిర్వాహణ అధికారి విజయలక్ష్మి. నామినేషన్ల ప్రక్రియ, పూర్తయిన తర్వాత అన్ని నామినేషన్లను ఆలస్యం చేయకుండా టీ పోల్ ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల ని ఆదేశించినారు.ఎన్నికల కమిషనర్ జారీ చేసిన మార్గదర్శకాలను జాగ్రత్తగా పాటించాలని మరియు ఆన్లైన్ ప్రక్రియను వీలైనంత త్వరగాపూర్తిచేయాలని అధికారుల కు సూచించినారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి.అనిత, ఎంపీఓ జి.సురేష్



సంబంధిత గ్రామపంచాయతీల స్టేజ్ 1 రిటర్నింగ్ అధికారులు,సహాయ రిటర్నింగ్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# నిర్ణీత గడువులోపు శరవేగంగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**- మేడారంలో అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలన- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ జాతర అభివృద్ధి పనులు నిర్ణీత గడువులోపు శరవేగంగా పూర్తిచేయాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర అధికారులను ఆదేశించారు.సోమవారం ములుగు జిల్లా కలెక్టర్,ఆర్డీఓ వెంకటేష్ తో కలసి సమ్మక్క సారలమ్మ జాతర అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.జిల్లా కలెక్టర్ విఐపి,వివిఐపి పార్కింగ్ స్థలాలను,రహదారులను, గద్దెల ప్రాంగణ అభివృద్ధి పనులు,రెడ్డిగూడెం అంతర్గత రహదారులను వాటి పనుల పురోగతిని ఆర్డీఓ వెంకటేష్ ను అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత గడువులోపు పనులను పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ శాఖ ఈఈ అజయ్ కుమార్,ఇతర అధికారులు ఉన్నారు.



# ములుగు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్ట్రీట్ వెండర్స్ కు గొడుగుల పంపిణీ

**ములుగు,డిసెంబర్ 01(ప్రజా జ్యోతి):** ములుగు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ములుగు లయన్స్ క్లబ్ లో నూతనంగా చేరిన కొత్త సభ్యుల చేతుల మీదుగా సోమవారం ములుగు జిల్లా కేంద్రంలో స్ట్రీట్ వెండర్స్ కు నీడనిచ్చే పెద్ద లయన్స్ గొడుగులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ములుగు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..రోడ్లపై కూరగాయలు,పండ్లు,ఇతర వస్తువులు అమ్ముకునే వ్యాపారులకు లయన్స్ పెద్ద గొడుగులు వారికి వర్షానికి ఎండకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో ఇక ముందు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలుకొనసాగిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ములుగు లయన్స్ క్లబ్ సెక్రటరీ చుంచు రమేష్, కోశాధికారి ఆడెపు రాజు,పి జెడ్ సి సానికొమ్ము రవీందర్ రెడ్డి,పాస్ట్ ప్రెసిడెంట్స్ మెరుగు రమేష్,కొండి సాంబశివ,దొంతి




రెడ్డి బలరాం రెడ్డి,నూతన లయన్స్ సభ్యులు సోమ నర్సయ్య,డాక్టర్ రాజా, రుద్రోజు వంశీ రుద్రోజు ఆనంద్,గంధ్రత్ శ్రీధర్,పెట్టెం రాజేందర్,ములుగు లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం బీసీ జేఏసీ సంఘం అధ్యక్షునిగా అడప సమ్మయ్య

**కాళేశ్వరం,డిసెంబర,1 ప్రజాజ్యోతి.** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం బీసీ కుల జేఏసీ అధ్యక్షులుగా అడప సమ్మయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాళేశ్వరం లోని ప్రధాన కూడలిలో జాతీయ బీసీ సంఘం భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్ విజయగిరి సమ్మయ్య, సముద్రాల తిరుపతి,జిల్లా గౌండ్ల సంఘం నాయకులు వెన్నంపల్లి మహేష్ ఆధ్వర్యంలో జెఏసి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులు ఎస్ కె జానీ, గౌరవ



సలహాదారు మెంగాని అశోక్,ఉప ప్రధానకార్యదర్శి దూది శ్రీనివాస్,ఉపాధ్యక్షులు మాచర్ల కిరణ్ కుమార్, గోర దేవయ్య, కంకణాల బాపు, కోశాధికారి బొల్లం సురేష్, ప్రచార కార్యదర్శి కీర్తి శంకర్,సోషల్ మీడియా బాధ్యులు నాగుల సంతోష్, కార్యవర్గ సభ్యులు సల్పల శంకరయ్య, మొగిలి, నిట్టూరి సంతోష్,శనిగరం శంకరయ్య,జక్కం మొగిలి,పసునూటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# నామినేషన్ ప్రక్రియ సజావుగా సాగాలి

**రిఎన్నికల జనరల్ అబ్జర్వర్ రవి కిరణ్**

**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి) :** నామినేషన్ ప్రక్రియ సజావుగా సాగాలని ఎన్నికల జనరల్ అబ్జర్వర్ రవి కిరణ్ అన్నారు. జనగాం మండలం శామీర్పేట్, బచ్చన్నపేట, పోచ్చన్నపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియని సోమవారం



జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో కలిసి ఎన్నికల అబ్జార్వర్ రవి కిరణ్ పరిశీలించారు. ఇప్పటివరకు వచ్చిన నామినేషన్ వివరాలు, , టి పోల్ ఎంట్రీ ప్రక్రియను పరిశీలించి ఎన్నికల విధులకు సంబందించిన శిక్షణ కార్యక్రమాలు పూర్తి అయ్యాయా అని అధికారులను అబ్జవర్ అడిగి తెలుసుకున్నారు. ఇంతకు ముందు ఎలక్షన్ డ్యూటీలు ఏమైనా చేసారా అని అడిగి తెలుసుకొని నామినేషన్ ప్రక్రియ సాఫీగా పూర్తి అయ్యేలా చూడాలన్నారు. రెండవ దశకి సంబందించి నామినేషన్ కి చివరి తేదీ మంగళవారం కాబట్టి గ్రామపంచాయతీల్లో నామినేషన్ మీద అవగాహన కల్పిస్తూ టామ్ టామ్ వేపించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలాల తహసీల్దార్ లు, ఎంపీడీఓ లు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సైన్స్ ఫేయిర్ కి ఎంపికైన సిద్దార్థ విద్యార్థిని



**చేన్న రావు పేట డిసెంబర్ 1 ( ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హై స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న పల్లకొండ శ్లోక విద్యార్థిని రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కు ఎంపికైనట్లు సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి సోమవారం తెలిపారు. ఇటీవల వరంగల్ జిల్లా కేంద్రంలోని తాళ్ల పద్మావతి ఇంటర్నేషనల్ పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో శ్లోక ప్రదర్శించిన ధాన్యం బస్తాలను తక్కువ సమయంలో యంత్రంతో నింపే పద్ధతి అనే అంశం కు జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి సాధించి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగిందన్నారు. ఈ నెలలో రంగారెడ్డి జిల్లాలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నట్లు తెలిపారు అలాగే పాఠశాల చెందిన యాసం అనన్య ద్వితీయ బహుమతి .బోడ వేణు తృతీయ బహుమతి సాధించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో విద్యార్థులతో పాటు గైడ్ టీచర్ దామర గణేష్ ను ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అండెం. కరుణాకర్ రెడ్డి. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.ద

# విద్యార్థిని గైడ్ ఉపాధ్యాయులని సన్మానించిన ఎన్ హెచ్ ఆర్ సి నాయకులు

**చెన్నారావుపేట డిసెంబర్ 01 ( ప్రజాజ్యోతి ) :** చెన్నారావుపేట మండలం జల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో పదో తరగతి విద్యార్థి బి రాజేందర్ ఇటీవల వరంగల్ జిల్లా కేంద్రం లో జరిగిన సైన్స్ ఫెయిర్ లో మాగ్నెట్ తో విద్యుత్ ఉత్పత్తి చేయుటలో వరంగల్ జిల్లా ప్రథమ స్థానం సాధించిచారు ఇటీ విద్యార్థిని గైడ్ ఉపాధ్యాయులని ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జాతీయ మానవ హక్కుల కమిటీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు అని రంగాలలో ముందుండి విజయం సాధించాలని అని అన్నారు అలాగే గైడ్ ఉపాధ్యాయులని అభినందించారు ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట మండలం అధ్యక్షులు మంద నరేష్ మండల ప్రధాన కార్యదర్శి నూనె తిలక్ గైడ్ ఉపాధ్యాయులు జి లక్ష్మయ్య పి వెంకటేశ్వరరావు మ్యాస్ టీచర్ జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరునాగారంలో అకాడమిక్ ఆడిట్ నిర్వహణ

**ఏటూర్ నాగారం డిసెంబర్ 1 ప్రజా జ్యోతి :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరు నాగారం నందు కమిషనర్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్ తెలంగాణ ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు కళాశాలలోని వివిధ అకాడమిక్ విషయాలపై ఆడిట్ ను చేపట్టారు. దీనికిగాను కమిషనర్ ఆఫ్ కాలేజ్ ఎడ్యుకేషన్ ఆఫీస్ నుండి ఇద్దరి అధికారులతో కూడిన కమిటీని కళాశాలకు పంపించారు. వారు కళాశాలలో ఉన్న వసతులను, అకాడమిక్ విషయాలను, రికార్డ్స్ ను పరిశీలించటం జరిగింది. ఈ ఆడిట్ కోసం కళాశాలకు విచ్చేసిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల జనగాం ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ గారు మరియు కాకతీయ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ సీనియర్ అధ్యాపకులు డాక్టర్ శ్రీనాథ్ గార్లకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. రేణుక స్వాగతం పలికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అందరూ వారి వారి రికార్డ్స్ తో ఆడిట్ కమిటీకి



సహకరించారు. అనంతరం ఆడిట్ కమిటీ అధ్యాపకులను అధ్యాపకేతరులను సమావేశపరిచి కళాశాల అకాడమిక్ విషయాలపై పై సంతృప్తి వ్యక్తం చేస్తూ కొన్ని అంశాల పై సూచనలు ఇచ్చారు.

# రాయపర్తి లో ఘనంగా ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం ర్యాలీ

**ఎయిడ్స్ రహిత సమాజమే ప్రతి ఒక్కరి లక్ష్యంగా పనిచేయాలి -ఎయిడ్స్ నిర్మూలన అందరి బాధ్యత**

**ప్రజల్లో ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన పెంపొందించాలి**

**చేయి చేయి కలుపుదాం ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులను చేరదీద్దాం**

**డాక్టర్ సురేష్,-ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వైద్యాధికారి**

**రాయపర్తి డిసెంబరు 01, ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లారాయపర్తి మండల కేంద్రంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సురేష్ ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలి అని కోరారు. ఎయిడ్స్ వ్యాధి రహిత సమాజమే లక్ష్యంగా ప్రజలంతా కలిసి పని చేయాలని కోరారు. వ్యాధిగ్రస్తులను దూరంగా ఉంచవద్దని వారందరికీ వ్యాధి పట్ల అవగాహన కల్పించి సమాజంలో ఒక వ్యక్తులుగా చూడాలని కోరారు. ఎయిడ్స్ అనగా అక్వైర్డ్ ఇమ్యూన్ డెఫిషియన్సీ సిండ్రోమ్ కొన్ని వ్యాధుల యొక్క కలయికే హెచ్ఐవి ఎయిడ్స్ అన్నారు. ప్రతి ఒక్కరూ డిస్పోజబుల్ సూదులు అనే వాడాలని, చేతులు కలయిక వలన రాదని అరక్షిత లైంగిక




సంబంధాల వలన వస్తుందని ఆయన అన్నారు. వ్యాది గ్రస్తులు సకాలంలో చికిత్స తీసుకుంటే వ్యాధిని కొంత నివారించవచ్చు అన్నారు. ఏ ఆర్ టి మందుల ద్వారా చికిత్స తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్ ఎం ఎల్ హెచ్ పి, సి హెచ్ ఓ జ్ఞాన సుందరి, కమలా గ్రేస్ పి హెచ్ ఎన్,స్వర్ణ హెచ్ వి, రాజు హెచ్ ఎస్, మత్స్యస్ రెడ్డి హెచ్ ఏ(ఎం) ఏఎన్ఎంలు, అషాలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా ఆగని బెల్టు దందా

**ఎక్సైజ్ అధికారుల జాడ లేకపాయే**

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ**

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్1 (ప్రజాజ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో స్థానిక ఎన్నికల వేడి షురూవు అవ్వడంతో జోరుగా బెల్ట్ షాపుల ముందు మందుబాబులు బారులు తీరుతున్నారు. ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నప్పటికీ బెల్ట్ షాపుల దందా జోరుగా సాగుతుందని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగా ఆరోపించారు. మండల కేంద్రంలో వాడకొక్క బెల్ట్ షాపు యదేచ్ఛగా నడుస్తున్న ఎక్సైజ్ శాఖ మాత్రం కాన రావట్లేదని ఎన్నికల కోడ్ వేళ కూడా పట్టింపు



లేకపోవడం ఏంటని ప్రశ్నించారు. బెల్ట్ షాపులకు కూడా పర్మిషన్ ఇచ్చారా అని ఎద్దవా చేశారు. బెల్ట్ షాపులను కట్టడి చేయాలని యువత భవిష్యత్తును మత్తుకు బానిసలు కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఎన్నికల కోడ్ వేళ అధికారులు బెల్ట్ షాప్ లపై నియంత్రణ తీసుకురావాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ డిమాండ్ చేశారు.

# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి ఏడిఈ నటరాజ్

**రాయపర్తి డిసెంబరు 01ప్రజా జ్యోతి :** ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరిగా ఉంటుందని దానికి చింతించవలసిన అవసరం లేదని విద్యుత్ శాఖ ఏడిఈ నటరాజ్ అన్నారు. సోమవారం పదవీ విరమణ పొందుతున్న ఎస్ ఎల్ ఐ రాజయ్యకు విద్యుత్ శాఖ తరపున ఘనంగా ఉద్యోగులు సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏడిఈ నటరాజ్ ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూమనిషికి రెండు దశలు ఉంటాయని ఒకటి జననం రెండవది మరణం కానీ ఉద్యోగులకు జననం మరణంతో పాటు



ఉద్యోగంలో చేరడం విరమణ చెందడం లాంటి నాలుగు దశలు ఉంటాయని గత కొంతకాలంగా ఉద్యోగం చేసిన అనంతరం వారి శేష జీవితాన్ని పిల్లాపాపలు సుఖసంతోషాలు అష్టైశ్వర్యాలతో గడపాలని ప్రజలకు మరింత సేవ చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ శ్రీధర్, సబ్ ఇంజనీర్ విక్రం, తాజుద్దీన్, ఎల్ ఐ కిషన్, లైన్మెన్ వెంకన్న, ఏ ఎల్ ఎం రవీందర్, ప్రభాకర్ బీమా ,రమేష్, మహేష్, ప్రవీణ్, ప్రభాకర్ ,సారయ్య ,రవి, శేఖర్, అనిల్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గీతా జయంతి సందర్భంగా

**ఏటూరునాగారం రామాలయంలో ఘనంగా**

**శ్రీ వేంకటేశ్వర స్వామి, అలివేలి మంగా, పద్మావతి కల్యాణ మహోత్సవం**

**ఏటూరునాగారం డిసెంబర్ 1ప్రజా జ్యోతి :** మండల కేంద్రంలో సోమవారం రామాలయం లో..శ్రీ వేంకటేశ్వర స్వామి, అలివేలు మంగా, పద్మావతి అమ్మవారి వారి కల్యాణ మహోత్సవం రామాలయం నిర్మించిన నూతన కల్యాణ మండపంలో అంగ రంగ వైభవంగా కమిటీ మరియు అర్చకులు ఎల్లాప్రగడ నాగేశ్వరరావు శర్మ, మణికంటశర్మ, హాయగ్రీవా చారి



ఆధ్వర్యంలో అంగ రంగ వైభవంగా నిర్వహించారు.కల్యాణ మహోత్సవ కృతువు ను విచ్చేసిన భక్తులు వీక్షించి తిలకించారు. ఇట్టి కార్యక్రమానికి గ్రామ మహిళలు ప్రజలు,పెద్ద ఎత్తున హాజరయ్యారు.అనంతరం కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులు భక్తులు సుమారు 2000 వేల మందికి పైగా కల్యాణ మహోత్సవం తిలకించి ఆశీస్సులు పొంది, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అలాగే గ్రామ సర్పంచ్ అభ్యర్థి కాకుల మర్రి శ్రీలత, లక్ష్మీ నర్సింహారావు,గుడ్ల శ్రీలత దేవేందర్, కుటుంబ సమేతంగా కల్యాణ మహోత్సవంకు హాజరయి వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు పొందారు.ఇట్టి కార్యక్రమంలో చైర్మన్ అలువాల శ్రీనివాస్, తో పాటు కత్తెర శ్రీనివాస్, తాడూరి దీన బంధవా స్వామి ,గుంత రమేష్,నూక ప్రభాకర్,గంజి.రమేష్ అయ్యప్పస్వామి దేవాలయం చైర్మన్ బోలుసాని గౌరీ శంకర్, సాయిబాబా దేవాలయం చైర్మన్ పెండ్యాల ప్రభాకర్, అయ్యప్ప గురు స్వాములు వసంత రమేష్, సిద్దు,సమ్మయ్య, మైనర్ బాబు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ

**ఏటూర్ నాగారం డిసెంబర్ 1ప్రజా జ్యోతి:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరు నాగారం నందు తేదీ. 01 న ప్రపంచ ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన దినోత్సవం ను అనుసరించి ఎన్ఎస్ఎస్ యూనిట్ మరియు జంతు శాస్త్రం ఆధ్వర్యంలో ఎయిడ్స్ పై అవగాహన




కార్యక్రమమును మరియు ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ డాక్టర్ బి. రేణుక అధ్యక్షం వహించి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిని నిర్మూలించడంలో యువత కీలక పాత్ర వహించాలని మరియు ఇది ప్రాణాంతక వ్యాధి అని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సిహెచ్ వెంకటయ్య మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి అనేది రోగ నిరోధక శక్తిని తగ్గించి అనేక వ్యాధులను కల్పిస్తుందని అలాగే యువత ఉద్వేగాలను అదుపులో ఉంచుకొని ప్రవర్తించాలని పేర్కొన్నారు. అనంతరం కళాశాల అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం విద్యార్థులతో కలిసి ఎయిడ్స్ వ్యాధిని నిర్మూలించాలంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ తీయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నవీన్, జ్యోతి, ఫాతిమా, శ్రీకాంత్, సంపత్, రమేష్,, భాస్కర్ తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అమీనాబాద్ బిఆర్ఎస్ పార్టీ లో చేరిక

**చెన్నారావుపేట డిసెంబర్1( ప్రజా జ్యోతి):** అమీనాబాద్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యకులు సౌరపు రమేష్ ఆ పార్టీ కి రాజీనామా చేసి మాజీ జడ్పీటీసీ పత్తినాయక్ ఆధ్వర్యంలో కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో



సొసైటీ చేర్మెన్ మురహరి రవి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అమ్మ రాజేష్,మాజీ ఎంపీటీసీ కడారి సునీత సాయిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు నార్లపురం ఐలయ్య, పల్లకొండ తిరుపతి, అన్న రమేష్,మంగళగిరి సదయ్య, శీలం శంకర్,ఎర్ర రాజన్న, బీమాచారీ, సంపత్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సర్పంచ్ అభ్యర్థి భర్తను కిడ్నాప్ చేసి హింసించిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**దారుణాన్ని నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం**

**బీసీ జెఏసి వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**

**నర్సంపేట డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి) :** వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లో బీసీ జేఏసీ వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ సంక్షేమ సంఘం, గొర్ల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి పరికి మధూకర్, నర్సంపేట డివిజన్ నాయకులు గాధం రవి యాదవ్ ల ఆధ్వర్యంలో బీసీ సర్పంచ్ అభ్యర్థి భర్త యాదిగిరి యాదవ్ ను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అనుచరులు దారుణంగా కొట్టడాన్ని నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ నల్గొండ జిల్లా తిప్పర్తి మండలం ఎల్లమ్మ గూడెం గ్రామ పంచాయతీ పరిధిలో బీసీ యాదవ సామాజిక వర్గానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి మామిడి నాగలక్ష్మి భర్త యాదిగిరి యాదవ్ ను కాంగ్రెస్ పార్టీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అనుచరులైన బోళ్ల వెంకట్ రెడ్డి, ఉట్కూరి సందీప్ రెడ్డి లు కిడ్నాప్ చేసి నోట్లో మూత్రం పోసి దారుణంగా కొట్టి నువ్వు నీ భార్యను సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయనీయవద్దని మీరు వేసిన నామినేషన్లను ఉపసంహరించుకోవాలని బెదిరింపులకు గురి చేయడంపై తీవ్రంగా మడ్డిపడ్డారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన యాదవ బిడ్డ మామిడి లక్ష్మి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అనుచరులైన గొల్ల వెంకట్రెడ్డి సందీప్ రెడ్డి లు సర్పంచ్ అభ్యర్థి లక్ష్మి భర్త యాదిగిరిని కిడ్నాప్ చేసి నీ భార్యను మా మీదే సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేయిస్తావా అంటూ యాదగిరి నోట్లో మూత్రం పోసీ దారుణంగా కొట్టడం మరీ దారుణం అంటూ ఈ ఇంతటి దారుణానికి ఒడిగట్టిన దుర్మార్గులను పోలీసు ఉన్నతాధికారులు కఠినంగా శిక్షించాలని



డిమాండ్ చేశారు. ఓవైపు కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42% రిజర్వేషన్లు ఇస్తామంటూ మరోవైపు బీసీ అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అగ్రవర్ణ ఆధిపత్య నాయకులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జనరల్ స్థానాల్లో బీసీ లు పోటీ చేయకుండా అగ్రకులాలకు చెందిన నాయకులు తమ అనుచరులతో పోటీ చేసే బిసి అభ్యర్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్న సంఘటనలను రాష్ట్రంలో పునరావృత్తం కాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూడాలని అన్నారు. ఇంతటి దుర్మార్గానికి పాల్పడిన సర్పంచ్ అభ్యర్థి సందీప్ రెడ్డి నీ రాష్ట్ర ఎన్నికల సంఘం తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి పరికి మధూకర్ యాదవ్, నర్సంపేట డివిజన్ నాయకులు గాధం రవి యాదవ్, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, దుగ్గొండి మండల బీసీ నాయకులు దండు రాంబాబు లతో పాటు బీసీ సంఘం నాయకులు, యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల పునరావాస కేంద్రంలో కన్వర్జెన్సీ సమావేశం

**దివ్యాంగులు పునరావాస సేవలను నియోగించుకోవాలి : డిపిఎం పిడబ్ల్యూడి శ్రీనివాస్**

**కొడకండ్ల డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి) :** దివ్యాంగుల పునరావాస కేంద్రం కొడకండ్లలో శ్రీ వెంకటేశ్వర మండల సమైక్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా సోమవారం కన్వర్జెన్సీ సమావేశం, మానసిక దివ్యాంగుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించడం



జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిపిఎంపీడబ్ల్యుడి శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ కొడకండ్ల, నర్మెట్ట, రఘునాథపల్లి మండలాల్లో దివ్యాంగుల పునరావాస కేంద్రాలను సెర్ప్ ఆధ్వర్యంలో నడిపిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా సోమవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని లైన్ డిపార్ట్మెంట్స్ తో కలుపుకొని కన్వర్జెన్సీ మీటింగ్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, మానసిక వికలాంగుల తల్లిదండ్రులతో పునరావాస కేంద్రం కి వచ్చిన తర్వాత వచ్చిన మార్పులని, వారి యొక్క సమస్యలను తెలుసుకున్నారు. ప్రతిరోజు ఇంకా ఎక్కువ మందికి పూర్తి సర్వీస్ అందించాలని సిబ్బందికి సూచనలు చేశారు. ఫిజియోథెరపీ సర్వీస్, స్పీచ్ థెరపీ ఎంఆర్విసిలిజేషన్ సంబంధించిన తెరపి సేవలు పిల్లలకు చాలా అవసరమని తెలిపారు. ప్రవేట్ హాస్పిటల్ కి వెళ్తే ఎన్నో డబ్బులు ఖర్చు అవుతాయని ఎలాంటి ఖర్చు లేకుండా సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దివ్యాంగుల పునరావాసకేంద్రంలోఎంతో మందికిఉచితతెరపి సేవలందిస్తున్నామని, ఇట్టి సేవలను వినియోగించుకోవాలి అన్నారు. మంగళవారం శ్రీ వెంకటేశ్వర మండల సమైక్య ఆవరణంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా దివ్యాంగులకి క్రీడోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, మండలంలోని దివ్యాంగులందరూ సకాలంలో హాజరు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీలు యాకయ్య, దండంపల్లి సోమయ్య, తిరుపతమ్మ, ప్రొఫెషనల్ ఫిజియోథెరపిస్ట్ సురేష్ కుమార్, ఎమ్మార్ స్పెషల్ ఎడిటర్ శ్యామల, స్పీచ్ థెరపిస్ట్ శిరీష, సిబిఆర్ఎస్ వర్కర్ యాకయ్య, ఎన్ హెచ్ సి కార్యకర్త ఇందిర, కవిత, దివ్యాంగులు, తల్లిదండ్రులు. పాల్గొన్నారు.

# నామినేషన్ ర్యాలీతోనే కత్తి సుధీర్ గెలుపు తథ్యమయింది

**జనసంద్రోహంతో నామినేషన్ ర్యాలీ**

**నామినేషన్ దాఖలు చేయించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 01, (ప్రజాజ్యోతి):** హన్మకొండ జిల్లా, ఐనవోలు మండల పరిధిలోని పున్నెల్ గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కత్తి సుధీర్ కు మద్దతుగా నిర్వహించిన నామినేషన్ కార్యక్రమం ఘనంగా జరిగింది. భారీ సంఖ్యలో గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జనసంద్రోహంగా ర్యాలీ నిర్వహించి నామినేషన్ దాఖలు చేయించారు. ఈ కార్యక్రమంలో గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు. తొలుత నామినేషన్ దాఖలు చేయించే కార్యక్రమానికి చేసిన ఎమ్మెల్యే నాగరాజు గారిని గ్రామస్తులు శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి నామినేషన్ ర్యాలీ ప్రారంభించారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ మీరు నాపై నమ్మకంతో ఏ విధంగా అయితే నన్ను ఎమ్మెల్యేగా గెలిపించారో, రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను అదే నమ్మకంతో గెలిపించాలని, మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తున్నామని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకుల రాయపురం సాంబయ్య, ఇల్లందుల ఎల్లిషా - సారయ్య, మండల నాయకులు, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన అదనప కలెక్టర్ పింకేష్ కుమార్

**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి) :** జనగాం,



నర్మెట్ట మండలాల్లో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను అదనపు కలెక్టర్ (లొకల్ బాడీస్) పింకేష్ కుమార్ సోమవారం పరిశీలించారు. జనగాం మండలంలోని వడ్లకొండ గ్రామ పంచాయతీ నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించి, దరఖాస్తుల స్వీకరణ, పత్రాల పరిశీలన, నామినేషన్ రిజిస్టర్‌లు, వీడియో రికార్డింగ్, భద్రతా చర్యల అమలు వంటి అంశాలను సమగ్రంగా తనిఖీ చేశారు. తదుపరి నర్మెట్ట మండలంలోని హన్మంతపూర్ క్లస్టర్ నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి, ఎన్నికల ఏర్పాట్లు, అభ్యర్థుల నామినేషన్ స్వీకరణ ప్రక్రియ, సిబ్బంది సమన్వయం, నియమావళి అమలు వంటి అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ఏ చిన్న లోపం జరగకుండా సంబంధిత విభాగాలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, ప్రజాస్వామ్య ప్రక్రియను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్డిసి సుహాసిని, ఎంపీడీఓలు, ఎంపిఓ, లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# వడ్డేపల్లి అభివృద్ధి పథంలో 1.65 కోట్ల పనులకు శంకుస్థాపన



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 01, (ప్రజా జ్యోతి):** వడ్డేపల్లి ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం 60వ డివిజన్‌లోని ముదిరాజ్ కాలనీ, ముస్లిం కాలనీ, ఎస్బిహెచ్ బ్యాంక్ కాలనీల్లో సుమారు 1.65 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైనేజి పనులకు శంకుస్థాపన చేసి, పూర్తయిన రోడ్లను ప్రారంభించారు.కాలనీల్లో విస్తృత పర్యటన చేసిన ఎమ్మెల్యే నాయిని, ముఖ్యమంత్రి అడిగిన వెంటనే నియోజకవర్గానికి నిధులు విడుదలవుతున్నాయని, అభివృద్ధికి రాజకీయాలు అడ్డంకి కాదని చెప్పారు. ఇప్పటికే 70%-%80% పనులు పూర్తయ్యాయని, త్వరలో అన్ని కాలనీల్లో అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. గత పదేళ్ల పాలకులు వడ్డేపల్లిని నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్, మాజీ కార్పొరేటర్ నాగరాజు, నాయకులు సమ్మయ్య, సుధాకర్, రవీందర్, మేరీ, విజయ్, నవీన్, అధికారులు, కాలనీ పెద్దలు పాల్గొన్నారు.



## ప్రచార సన్నాహక కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ అభ్యర్థి అంబాల స్వప్న స్వామి



**ఎల్కతుర్తి డిసెంబర్ 01 (ప్రజా జ్యోతి)**

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎల్కతుర్తి సర్పంచ్ అభ్యర్థి అంబాల స్వప్న స్వామి సోమవారం ఎల్కతుర్తి అంబేద్కర్ కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఎన్నికల ప్రచార సన్నాహక కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. ఈ కార్యక్రమానికి ఎల్కతుర్తి కాంగ్రెస్ పార్టీ అభిమానులు, నాయకులు కాంగ్రెస్ అనుబంధ సంఘ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు, ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి స్వప్న స్వామి మాట్లాడుతూ, ఎల్కతుర్తి గ్రామం పైన రాష్ట్ర రవాణా శాఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎల్కతుర్తి గ్రామాన్ని సిటీ తరహాలో అభివృద్ధి చేయడం జరిగింది అని పేర్కొన్నారు. గత రెండు ఏళ్లలో మంత్రి చూసిన అభివృద్ధి మన కళ్ళ ముందు కనబడుతుంది అని తెలియజేశారు. తనను ఎల్కతుర్తి గ్రామ సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో మన గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, ఉచిత కరెంటు కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైందని తెలియజేశారు. మంత్రి సహకారంతో ఎల్కతుర్తి బస్టాండ్ చౌరస్తా సుందరీ కరణ మరియు గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించుకున్నామని తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి ఎల్కతుర్తి సర్పంచిగా భారీ మెజారిటీతో అంబాల స్వప్న స్వామిని గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు శీలం అనిల్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గొడిశాల రాజయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బొల్లెపోగు డాక్టర్ రమేష్ బాబు, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుడెల్లి నవీన్ కుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్ ( బక్కి) మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు గోలి శ్యాంసుందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శనిగరపు వెంకటేష్, సీనియర్ నాయకులు పాక రమేష్, పిన్నింటి సుష్మ రెడ్డి, తోకల శ్రీనివాస్, శ్రీపతి సదానందం, గొడిశాల అర్జున్ గౌడ్, గొడిశాల నరేష్, కడారి సురేందర్, పున్నంచందర్, గొడిశాల వినయ్ గౌడ్, బుచ్చి రాములు, వీణవంక రమేష్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాట్సాప్ లో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు..?

### ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ ఎస్సై ఏ ప్రవీణ్ కుమార్



**ఎల్కతుర్తి డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి)**

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఇతరులపై రెచ్చగొట్టే విధంగా పోస్టర్లను వాట్సాప్ గ్రూపులో పెడితే కఠిన చర్యలు తప్పవని స్థానిక ఎస్సై అక్కినపల్లి ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సోషల్ మీడియాలో ప్రత్యర్థులపై రెచ్చగొట్టే వాక్యాలు పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఇతరుల మనోభావాలు దెబ్బతినేలా దుష్ప్రచారం చేస్తే వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించడమైనది ఏదైనా ఇతరులకు హాని కలిగించే పోస్టులు షేర్ చేసిన నేరముగా పరిగణించి ఇట్టి విషయాలకు గ్రూప్ అడ్మిన్ ను కూడా బాధ్యులను చేసి కేసులు నమోదు చేస్తామని తెలియజేశారు. అదేవిధంగా ఎల్కతుర్తి మండలంలోని వివిధ గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహిస్తే అట్టి షాపులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై అక్కినపల్లి ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు.

## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ ఎస్ పిఎసిఎస్ చైర్మన్ బొళ్ళు రాజు

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 01, (ప్రజా జ్యోతి):**



సోమవారం హనుమకొండ భవాని నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన పెద్దాపురం పిఎసిఎస్ చైర్మన్ బొళ్ళు రాజు. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# రూ.130 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపిన బల్దియా కౌన్సిల్

- మేయర్ అధ్యక్షతన బల్దియా సర్వ సభ్య సమావేశం
- పాల్గొన్న శాసన మండలి, శాసనసభ్యులు, కార్పొరేటర్లు







**వరంగల్ సిటీ, డిసెంబర్ 01(ప్రజాజ్యోతి):**

గ్రేటర్ వరంగల్ నగర పాలక సంస్థ కార్యాలయంలోని కౌన్సిల్ హాలు నగర మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన సోమవారం కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిల్ 39 అంశాలకు, రూ.130 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో శాసనమండలి సభ్యులు బసవరాజు సారయ్య, వరంగల్ (పశ్చిమ) శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు మరియు కార్పొరేటర్లు పాల్గొన్నారు.సమావేశంలో ముందుగా ఇటీవల మృతి చెందిన ప్రముఖ సహజ కవి అందెశ్రీ తో పాటు మాజీ కౌన్సిలర్ బైరీ సాంబయ్య లకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కౌన్సిల్ సమావేశాన్ని ఉద్దేశించి మేయర్ మాట్లాడుతూ కౌన్సిల్ సమావేశానికి హాజరైన ప్రజా ప్రతినిధులు, కార్పొరేటర్లు అధికారులు అందరికీ క్రిస్మస్, నూతన సంవత్సర, సంక్రాంతి పండుగల శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల మొంథా తుఫాన్ వరదల వల్ల వరంగల్ మహా నగరపాలక సంస్థలోని కాలనీలు జలదిగ్బంధంలో ఉన్నాయని తెలిసిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏరియల్ సర్వే నిర్వహించి, పలు ప్రాంతాల్లో వరద బాధిత కుటుంబాలను ప్రత్యక్షంగా కలుసుకొని వారికి ఆర్థిక భౌతిక సహాయం అందించేందుకు ప్రభుత్వం అండగా ఉన్నదని ధైర్యం కల్పించారు. వరదల్లో నష్టపోయిన ప్రజలకు సహాయం చేస్తానని ఇచ్చిన మాటను సీఎం నిలబెట్టున్నారని అన్నారు. వరద వల్ల దెబ్బతిన్న ఒక్కొక్క ఇంటికి 15,000/- వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. దీనితోపాటుగా వరద బాదిత కుటుంబాలకు ఒక నెల రేషన్ అదనంగా మంజూరు చేశారు.నగరంలోని ప్రధాన రోడ్లు కూడల్లలో చెత్త తరలింపుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయడం జరిగింది. ఇంటింటికి చెత్త సేకరణ చేసే స్వచ్ఛ ఆటోలకు రూట్ ఆప్టిమైసేషన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా చెత్త వాహనాల పనితీరును పరిశీలించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశాం అని తెలియజేస్తున్నాను. నగరంలో చెత్త వేసే ప్రదేశాలు (బ్లాక్ స్పాట్)లకు ప్రత్యేక ప్రణాళికలు చేపట్టడం జరిగింది. వరంగల్ మహానగరాన్ని క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు అమలు చేశాం. దేశంలో శుభ్రత నగరాలుగా పేరుగాంచిన ఇండోర్, జైపూర్లను ఇటీవల మేయర్ కార్పొరేటర్ బృందం అధికారులతో కలిసి సందర్శించడం జరిగింది. అక్కడ అమలు చేస్తున్న విధానాలను పరిశీలన చేయడం జరిగింది. ఇండోర్ సిటీలో అమలవుతున్న సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ విధానాలను వరంగల్లో కూడా అమలు చేయడం జరుగుతోంది. వరదల వల్ల ప్రభావితమైన ప్రాంతాల్లో అత్యవసర పనుల నిమిత్తం ప్రతి డివిజన్ కు 5 లక్షల రూపాయలు మంజూరు చేయడానికి ఈ సందర్భంగా కౌన్సిల్లో ప్రతిపాదిస్తున్నాను. ఇటీవల భారీ వర్షాల కారణంగా నగరంలో వరద ముంపులో చిక్కుకున్న ప్రజలను రక్షించడంతో పాటు వారి సహాయార్థం విస్తృత సేవలు అందించేందుకు సహకరించిన మంత్రి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, మున్సిపల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ లు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులకు మరియు అధికారులందరికీ ధన్యవాదాలు తెలిపారు. వరద ముంపులో విస్తృతమైన సేవలు అందించిన పారిశుధ్య సిబ్బందికి, డ్రైవర్లకు ప్రోత్సాహకంగా వెయ్యి రూపాయల చొప్పున అందజేయడం జరిగింది. హార్టికల్చర్ విభాగంలో పనిచేసే సిబ్బంది గెజిట్ నోటిఫికేషన్ ప్రకారంగా మలేరియా విభాగ సిబ్బందికి పెంచిన విధంగా చెల్లించడం జరుగుతుందని, జవాన్ లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే కాకుండా వారికి కూడా స్కిల్డ్ లేబర్ కింద కౌన్సిల్ ద్వారా అప్రూవల్ తీసుకుని ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేతనాలు చెల్లించడం జరుగుతుంది. బల్దియాకు చెందిన భారీ (హెవీ వెహికిల్స్) వాహనాలు నడిపే సిబ్బందికి వేతనాలు పెంచడం జరుగుతుంది. వర్షాకాలంలో సిబ్బందికి రెయిన్ కోట్ లు అందించడం, చలికాలంలో స్వెట్టర్ లు (చలికోట్లు), వేసవి కాలంలో టోపీలు అందిస్తున్నా%శీ%, క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది రక్షణ కోసం వ్యక్తిగత రక్షణ పరికరాలు (పి.పి.ఈ కిట్లు) క్రమం తప్పకుండా అందజేస్తున్నాము. చలికాలం మొదలైనందున త్వరలో స్వెటర్లు అందజేస్తాము. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మికులకు కార్పొరేషన్ తరఫున చేయూత అందిస్తున్నామని, అంతేకాకుండా ప్రభుత్వం తరఫు నుండి కూడ నష్టపరిహారం అందేలా ప్రభుత్వానికి లేఖ రాశామని తెలియజేస్తున్నాను. సాస్కి( స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్మెంట్ ) పథకం లో భాగం గా మిలియన్ ప్లస్ సిటీస్ లో హైదరాబాద్, వరంగల్ నగరాలు ఎంపికైనాయని, రూ 300 కోట్లు ప్రభుత్వం నుండి వచ్చే అవకాశం ఉన్నందున, ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. చారిత్రాత్మక నేపథ్యం కలిగిన వరంగల్ నగరం లో పురాతత్వ విధానాలను ప్రోత్సహించి అభివృద్ధి చేయాలని, నైబర్ హుడ్ ప్రణాళిక అంశం లో పాదచారులు నడిచే మార్గాలను అభివృద్ధి చేయడం, మౌలిక వసతులను కల్పించడం, ప్రజలకు రక్షణ కల్పించే చర్యలు చేపట్టడం తో పాటు సీసీటీవీ కెమెరాల ఏర్పాటు పార్కుల అభివృద్ధి, ఓపెన్ స్పేస్ లను అభివృద్ధి చేయడం స్పాంజ్ పార్క్ ఏర్పాటు, సిటీ గ్రీన్ కార్యక్రమం లో భాగంగా నగరంలో 50 ఎకరాల్లో పచ్చదనాన్ని పెంపొందించడం తో పాటు నగరం లోగల చారిత్రాత్మక (పురాతన) బావులను పునరుద్ధరించే అంశాలతో బల్దియా పరిధిలోని అన్ని నియోజకవర్గాలకు పథకం అమలయ్యేలా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం.శాసనమండలి సభ్యులు బస్వరాజు సారయ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి హైదరాబాద్ తర్వాత రెండో అతి పెద్ద నగరంగా వరంగల్ కు ప్రాధాన్యం ఇచ్చి ఇతోధికం గా నిధులు మంజూరు చేస్తున్నారని కానీ అధికారుల తీరు బాగాలేదని విభాగాల మధ్య సమన్వయం లేకపోవడం బాధాకరం అని, గ్రీవెన్స్ లో స్థానికులు ఇచ్చిన ఫిర్యాదులు పరిష్కారానికి నోచుకోకపోవడం సరి కాదని, టౌన్ ప్లానింగ్ అధికారులు తమ పని తీరు లో మార్పు రావాలని, ప్రజా ప్రతినిధులుగా ప్రజల సమస్యల పరిష్కారానికి లేఖలు రాస్తే స్పందన కరువైందని, సుదీర్ఘ కాలం రాజకీయాల్లో ఉన్న తనకు ఇలాంటి పరిస్థితులు ఎదురవుతున్నాయని మంత్రుల స్థాయి లో వేగంగా అనుమతులు పొందుతున్న నగరంలో అనుమతులకు అడ్డంకులు ఎదురవుతున్నాయని అన్నారు. వరంగల్ (పశ్చిమ)నియోజక వర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కార్పొరేషన్ కు సంబంధించి గత 10 సం.లకు ప్రస్తుత 2 సం.లలో జరిగింది గమనించాలని ఎవరికైన అనుమానాలు ఉంటే తీసుకెళ్లి చూపించడానికి సిద్ధం అని ,నగరంలో వరదలు వచ్చాయని 24 గంటల్లో ముఖ్యమంత్రినీ తీసుకు వచ్చి ఇంటికి రూ.15 వేలు ఇవ్వడానికి చర్యలు తీసుకున్నాం,సోమవారం నుండి అట్టి డబ్బు అకౌంట్ లో జమ అవుతాయని, వరదలు వచ్చినపుడు వాగ్దానాలు ఇచ్చి ఎగ్గొట్ట లేదని ఆర్థిక పరిస్థితి ఆశాజనకం గా లేకున్న నగర అభివృద్ధికి పెద్ద పీఠ వేస్తున్నామని, ఎయిర్పోర్ట్ కు సైతం భూసేకరణ పూర్తి కావడం జరిగిందని , అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కూడా డి పి ఆర్ సిద్ధం అయ్యి త్వరలో టెండర్ దశకు వెళ్లనుందని స్వల్ప కాలం లోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు మొదలు కానున్నాయని అన్నారు. వర్ధన్నపేట శాసన సభ్యులు కె ఆర్ నాగరాజు మాట్లాడుతూ ఓపెన్ ప్లాట్ ఓనర్ లకు నోటీసులు ఇచ్చి నీరు నిలవకుండా చూడాలని, తద్వారా డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా ఉంటాయని,రాష్ట్ర ప్రభుత్వం హాం (హైబ్రిడ్ యాన్యుటీ మోడల్) రోడ్లను అభివృద్ధి చేసే కార్యక్రమాలను ముఖ్యమంత్రి తీసుకురావడం జరిగిందని వారికి వరంగల్ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్ తో పాటు బల్దియా ఇంజనీరింగ్ శానిటేషన్ హార్టికల్టర్ టౌన్ ప్లానింగ్ విపత్తు ప్రతిస్పందన విభాగ ఉన్నతాధికారులతో పాటు ఎన్ పి డి సి ఎల్, పబ్లిక్ హెల్త్ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.